ప్రజాశక్తి

శనివారం 6 జూలై 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విఎంసి నూతన కమిషనర్ ఎవరు?

● తెరపైకి జెసి సంపత్, గుంటూరు కమిషనర్ కీర్తి పేర్లు !

ప్రజాశక్తి - విజయవాడ

నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా ఎవరు నియమితులు అవుతారనే దానిపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో పలువురి అధికారుల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమారు, మరో ఒకరిద్దరు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే నగరానికి చెందిన టిడిపి కూటమి ఎంఎల్‌ఎలు డాక్టర్ సంపత్‌కుమార్‌ను కోరుకుంటున్నట్లు తెలిసింది. విఎంసిపై ఆయనకు పూర్తి అవగాహన, పాలనాపరమైన అంశాల్లో లోతైన పరిశీలన, ప్రభుత్వ నిర్ణయాలు, వాటి అమలుకు సీనియర్ అధికారి కావడం వంటికి ఆయనకు కలిసి వస్తున్నట్లు తెలిసింది. ఈనేపథ్యంలోనే డాక్టర్ సంపత్‌కుమార్‌ను కమిషనర్‌గా రప్పించాలనే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. అయితే ఆయన కమిషనర్‌గా విచ్చేందుకు విముఖత చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఐఎఎస్‌ల బదిలీల్లో భాగంగా తనను ఏదో ఒక జిల్లా కలెక్టర్‌గా నూతన ప్రభుత్వం నియమిస్తుందన్న ఆశ పెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో ఆయన నిరాశ చెందినట్లు తెలిసింది. అంతేగాక తన తర్వాతి ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన స్వప్నిల్ దినకర్‌కు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా నియమంచిచడం వల్ల కూడా ఆయన ఒకింత ఇబ్బందికి గురైనట్లు తెలిసింది. తన కన్నా సర్వీసులో జూనియర్ అయిన స్వప్నిల్ దినకర్ స్థానంలో వెళ్లడానికి అయిష్టత వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే క్రమంలో గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ కీర్తి చేకూరి ఇక్కడికి రావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. విఎంసి కమిషనర్‌గా పని చేసిన వారు తప్పని సరిగా ఉద్యోగోన్నతిపై కలెక్టర్‌గా వెళ్తారనే నానుడి లేకపోలేదు. ఏది ఏమైనా ఇక్కడికి ఎవరు వచ్చినా మంత్రి లోకేష్ ఆమోద ముద్ర తప్పని సరిగా ఉండాల్సిందేననే చర్చ సాగుతోంది.

ప్రభుత్వం మారినా తప్పని వేతన వెతలు

రెండు నెలలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు పెండింగ్

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు చెల్లింపును ఒక ప్రహసనంగా మారింది. తమ బ్యాంకు ఖాతాల్లో వేతనాలు ఎప్పుడు జమవుతాయో, నెలలో ఏ తేదీన జమవుతాయో తెలియని పరిస్థితుల్లో ఉద్యోగులు కొట్టుమిట్టారు. తాజాగా టిడిపి కూటమి ప్రభుత్వ హయాంలోనూ సమగ్రశిక్ష (ఎస్‌ఎస్‌ఎ)లో పరిస్థితి దీనికి భిన్నంగా లేదు. ప్రభుత్వం మారినా తమ పరిస్థితి మెరుగుపడలేదని ఎఎస్‌ఎ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, వీటిలో చదివే విద్యార్థులకు టెక్ట్స్ పుస్తకాలు, దుస్తుల పంపిణీ, భవిత కేంద్రాల నిర్వహణలో ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు కీలకంగా ఉన్నారు. ఈ శాఖలో పూర్వపు కృష్ణాజిల్లా పరిధిలో 286 మంది క్లస్టర్ రిసోర్సు పర్సన్ (సిఆర్‌పి)లుగా, 47 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా, 22 మంది మండల స్థాయి ఎకౌంటెంట్లుగా, 187 మంది పార్టు టైం ఇన్‌స్ట్రక్చర్స్‌గా, 72 మంది ఐఇఆర్‌పిలుగా, 13 మంది ఫిజియోథెరఫిస్టులుగా, 11 మంది సైట్ ఇంజనీర్లుగా, 50 మంది మెస్సెంజర్లుగా, 46 మంది సిజివిఎస్‌లుగా పనిచేస్తున్నారు. మొత్తం 782 మందికిగానూ నెలకు సగటున రూ.2.50 కోట్ల మేర వేతనాల రూపంలో ప్రభుత్వం జమ చేయాల్సి ఉంది. రెండు నెలలకు కలిపి రూ.5 కోట్లకుపైగా వేతనాలు అందాల్సి ఉంది.

అప్పులతోనే బతుకులు

ఈ శాఖలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. నెలవారీ రూ.17 వేల నుంచి రూ.23 వేల మధ్యలోనే వీరు వేతనాలు అందుకుంటున్నారు. వీరి జీవితాలు ఈ వేతనాలపైనే ఆధాపడి ఉన్నాయి. నెలవారీ ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులతోపాటు వాహనాల ఇఎంఐలు, అప్పులకు వడ్డీల చెల్లింపునకు వేతనంలో ఎక్కువ మొత్తం ఖర్చుయిపోతుంది. మిగిలిన మొత్తాన్ని నిత్యావసర సరకులు, ద్విచక్రవాహనాలకు పెట్రోలుకు, కూరగాయలు కొనుగోలు వంటి వాటికి రోజువారీ ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే రెండు నెలలుగా వీరికి వేతనాలు అందకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. అప్పులు తెచ్చుకుని జీవనం సాగించాల్సి వస్తోందని వాపోతున్నారు. తమకు రెండు నెలల వేతన బకాయిలు చెల్లించడంతోపాటు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విఎంసి ఇన్చార్జి కమిషనర్‌గా మహేష్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్‌గా విఎంసి అదనపు కమిషనర్ (జనరల్) డాక్టర్ ఎ.మహేష్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు నగర కమిషనర్‌గా పనిచేసిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఆయన బుధవారం కమిషనర్ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. ఈనెల 10న విఎంసి కౌన్సిల్ సమావేశం జరుగనుంది. ఈలోపు నూతన కమిషనర్ నియామకం జరుగుతుందా లేదా అనే చర్చ జరుగుతోంది.

విజయవాడ ఔటర్ రింగ్‌రోడ్డుకు అనుమతి : ఎంపి కేశినేని చిన్ని

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ ఔటర్ రింగ్ రోడ్డుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిర్వహించిన భేటీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విజయవాడ ఈస్ట్రన్ బైపాస్ రోడ్డుకు నుంచి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. రాజధాని ఔటర్ రింగ్ రోడ్డుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు వరకు కూడా ఫ్లైఓవర్‌కు అనుమతి లభించినట్లు తెలిపారు. అలాగే పశ్చిమ రింగ్ రోడ్డు నిర్మాణానికి కనెక్టివిటీగా రహదారి కోసం రివ్యూ జరిగిందన్నారు. అమరావతి రాజధానికి కనెక్టివిటీ ఈ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. వీటి డీపీఆర్లు త్వరలోనే రూపు దాల్చుకుంటాయని, ఆరు నుండి ఎనిమిది లైన్ల వరుస రహదారి నిర్మాణం కూడా అమరావతికి కనెక్టివ్‌గా మంజూరైందని తెలిపారు.

వంట కార్మికులకు వేధింపులు

- **కొత్త కార్మికులతో వంట చేయించేందుకు యత్నం**
- **సిఐటియు ఆందోళనతో పాత కార్మికులతోనే పని**
- **అధికార పార్టీ నేతల బెదిరింపులు**

పోలీసులతో మాట్లాడుతున్న సిఐటియు నేత గోపాల్

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం రాఘవాపురం గ్రామంలో ఎంపిపి పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను రాజకీయంగా వేధిస్తుండటంతో పాటు వంటగది తాళాలు పగలకొట్టి కొత్త తాళాలు వేయడం వివాదాస్పదంగా మారింది. పాఠశాల హెచ్‌ఎం మధ్యాహ్నం 12 గంటల వరకు రేషన్ ఇవ్వకుండా ఏజెన్సీ కార్మికులను ఇబ్బందులకు గురి చేశారు. శుక్రవారం పాత ఏజెన్సీ కార్మికులు, కొత్త వారు వచ్చి తాము అన్నం వండుతామంటూ పోటీ పడ్డారు. పాత వారిని తొలగిస్తూ ఆర్డర్ కాపీ ఇవ్వకుండా కొత్త వారితో ఎలా వంట చేయిస్తారని సిఐటియు నాయకులు పాఠశాల హెచ్‌ఎంను ప్రశ్నించారు. రాఘవాపురం ఎంపిపి పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను రాజకీయంగా అధికార పార్టీ నాయకులు వేధిస్తూ ఇబ్బందులు గురి చేయడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 23 సంవత్సరాలుగా పని చేస్తున్న ఏజెన్సీ కార్మికులను తొలగించి తమకు అనుకూలమైన టిడిపి కార్యకర్తలకు వంట ఏజెన్సీ ఇవ్వాలని అధికార పార్టీ నాయకులు పాఠశాల హెచ్‌ఎంను బెదరిస్తున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ రాఘవాపురం ఎంపిపి పాఠశాలకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే పాత ఏజెన్సీ కార్మికులతో వంట చేయించాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖ అధికారులు ఎలాంటి రాతపూర్వక ఆదేశాలు ఇవ్వకుండా మౌఖికంగా పాత ఏజెన్సీ కార్మికులను తొలగించి ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. పాత ఏజెన్సీ కార్మికులను తొలగిస్తే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమ్మోలు సైదులు మద్దతు తెలిపారు. చివరకు పోలీసుల సమక్షంలో పాత ఏజెన్సీ కార్మికులకు పాఠశాల హెచ్‌ఎం తాళాలు ఇచ్చి రేషన్ ఇవ్వడంతో విద్యార్థులకు అన్నం వడ్డించారు.

తాళాలు వేస్తున్న దృశ్యం

తండాలకు కృష్ణాజలాలు సరఫరా చేయండి

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మండలంలోని వివిధ గ్రామాల్లోని కిడ్నీ రోగులకు తాగునీటి నిమిత్తం సరఫరా చేస్తున్న కృష్ణా జలాలు సరఫరా రెండు నెలలుగా ఆగిపోవడం కిడ్నీ రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చైతన్య నగర్ తండాలో గిరిజనులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణా జలాలు సరఫరా నిలిచిపోవడం వల్ల అసలే కిడ్నీ రోగాలతో బాధపడుతున్న వారు కొత్తగా నడుము నొప్పులు కీళ్ల నొప్పులు రావడంతో పాటు కిడ్నీ రోగులకు క్రియాటిన్ శాతం కూడా పెరుగుతుందని అన్నారు కష్ణా జలాలు సరఫరా నిలిచిపోవడం వల్ల డయాలసిస్ కేసులు కూడా పెరిగే ప్రమాదం ఉందని అందువల్ల రెండు నెలలుగా నిలిచిపోయిన కృష్ణా జలాల సరఫరాని వెంటనే ప్రారంభించి కిడ్నీ రోగుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కిడ్నీ రోగుల విషయంలో గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని కిడ్నీ రోగులను నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు అలానే కృష్ణా జలాల సరఫరాకు పైప్ లైన్ పనులు వేగవంతం చేసి ఏ కొండూరు మండలానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలోని భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ సిలికా శాతం ఎక్కువ ఉన్నందువల్ల కిడ్నీ రోగుల సంఖ్య నానాటికి పెరుగుతుందని ప్రభుత్వం ఇప్పటికైనా ఏ కొండూరు మండలంలో ఉన్న కిడ్నీ రోగాలను గుర్తించి వారికి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా గత టిడిపి ప్రభుత్వ హయాంలో కిడ్నీ రోగులకు అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందించారని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పౌష్టికాహార పంపిణీని నిలిపివేశారని ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలని ప్రభుత్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకురాలు కుమార్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు జమలమ్మ, గిరిజన మహిళలు సోన్కి, దానమ్మ, నాగేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న తండా వాసులు

విజయవాడ స్వర్గపురిలో ఉపేంద్ర బాబు భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎపిడబ్ల్యుజెఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, వి.పద్మ, కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, సాంబశివరావు తదితరులు

సీనియర్ జర్నలిస్ట్ ఉపేంద్ర బాబుకు పలువురు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రజ్యోతి పూర్వ డిప్యూటీ ఎడిటర్ గారపాటి ఉపేంద్ర బాబు భౌతికయాన్ని పలువురు నేతలు సందర్శించి నివాళులర్పించారు. శుక్రవారం తెల్లవారుజామున ఆయన కృష్ణాజిల్లా కంకిపాడు మండలం కాసరనేనివారిపాలెంలో తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, సీనియర్ జర్నలిస్ట్ వడ్లమూడి పద్మ, సీనియర్ ఫొటోగ్రాఫర్లు ఆనంద్, సాంబశివరావు తదితరులు సందర్శించారు. స్వర్గపురిలో ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటని నేతలు పేర్కొన్నారు. యువ జర్నలిస్టులను అనుక్షణం ప్రోత్సహించడంలో ముందు ఉండేవారని గుర్తుచేసుకున్నారు. అలాగే ఎపియుడబ్ల్యుజె విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు షేక్ బాబు తదితరులు ఆయన స్వగ్రామంలో భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న చావా రవి, కంచల జయరాజ్, షేక్ బాబు తదితరులు

ఎన్ఎజె, ఎపిబిజెఎ, ఐజెయు, ఎపియుడబ్ల్యుజె నేతల సంతాపం

ఉపేంద్ర బాబు మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ఎజె) ప్రధాన కార్యదర్శి ఎన్.కొండయ్య, కోశాధికారి అమరయ్య, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) రాష్ట్ర కన్వీనర్లు వి.శ్రీనివాస రావు, కె.మునిరాజు ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఐజెయు అధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కార్యదర్శి డి.సోమ సుందర్, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు ఐ.వి. సుబ్బారావు, చందు జనార్ధన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE MACT CUM ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD, TELANGANA

O.P. No. 44 of 2024

BETWEEN
Sathi Munni
...PETITIONER
AND
K. Chandra Reddy & Another
... RESPONDENTS

To,
K. Chandra Reddy S/o. Seetha Reddy Age : 59 Years, Occ: Lorry Driver cum Owner R/o. 31-20-11, Dhanaiah Street, Machavaram, Vijayawada Urban, Krishna Dist - 520004.
...R1

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V. Act.

Please take notice that the above O.P. stands posted to **30-07-2024** for your,appearance, you are required to appear before Hon'ble Court at **10:30** a.m. on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte.

// BY ORDER OF THE COURT //
C.SATISH KUMAR REDDY
ADVOCATE
Plot NO:36/1#3-125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39

విఎంసి ఔట్ సోర్సింగ్ కార్మికులకు కార్మిక చట్టాలు అమలు

విఎంసి సిఎంఒహెచ్ డాక్టర్ పి.రత్నావళి
ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ పరిధిలో కార్మిక చట్టాలను అమలు చేస్తున్నామని ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి.రత్నావళి తెలిపారు. జాతీయ కమిషన్ సఫాయి కర్మచారీస్ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో సఫాయి కర్మచారీస్ జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి వ.వ అధ్యక్షతన స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 3న జరిగిన సదస్సులో కార్మిక చట్టాలు అమలయ్యేలా చూడాలని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ జాతీయ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన అంశాలతో ఈనెల 4న ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తపై రత్నావళి స్పందించారు. విఎంసి పరిధిలో పని చేస్తున్న ఆప్కాస్ కార్మికులందరికీ ప్రభుత్వ ఉత్వర్వుల ప్రకారం అన్ని రకాల సదుపాయాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఔట్ సోర్సింగ్ శానిటరీ సిబ్బందికి నెలకు రూ.21 వేల వేతనం చెల్లిస్తున్నామని, ఔట్ సోర్సింగ్ మహిళా సిబ్బందికి ఆరు నెలలు మెటర్నిటీ లీవ్ (కాన్పు సెలవు) మంజూరు చేస్తున్నామని తెలిపారు. మహిళా కార్మికులకు ఏడాదికి 20 రోజులు, పురుష కార్మికులకు 15 రోజులు సాధారణ సెలవులు మంజూరు చేస్తున్నామని, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఇఎస్ఐ, ఇపిఎఫ్, ఇఎస్ఐ సిఫార్సు మేరకు మెడికల్ లీవ్ సదుపాయాలు కల్పిస్తున్నామణజ; వీక్లీ ఆఫ్ ఇస్తున్నామని తెలిపారు. కార్మికులకు అవసరమైన పని ముట్లు, హ్యాండ్ గ్లౌజులు, చెప్పులు, షూస్, యూనిఫోరం, రైన్ కోట్లు తదితరాలను కార్మికులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

నోటీసు
మహారాజశ్రీ అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
ఓ.యస్. 140/2022

బిట్వీన్ :
చెన్ను వీరప్రసాద్ ....వాది
అండ్
షేక్ బషీద్‌బాబు .... ప్రతివాది
టు
షేక్ బషీద్‌బాబు, తండ్రి గౌస్, అవనిగడ్డ, అవనిగడ్డ మండలం.

మీపై పై కోర్టులో పై నెంబరు గల దావా దాఖలు చేసియున్నాము. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ది. 9-7-2024వ తేదీ ఉదయం 10-30 గం.ల నుండి సాయంత్రం 5-50 గం.ల లోపు పై కోర్టువారు పిలిచినప్పుడు స్వయంగా గానీ మీ న్యాయవాది గారి ద్వారా గానీ కోర్టువారి యెదుట హాజరై అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో మీపై దావా గ్రంథములు నడిపించెదరు.

శ్రీ కోర్టువారి అనుమతితో

అవనిగడ్డ.
ది.27-6-2024
ఇట్లు
పడమట రాధాకృష్ణ,
న్యాయవాది, అవనిగడ్డ.

<u>పత్రికా ప్రకటన</u>

మహారాజశ్రీ ప్రధాన జిల్లా జడ్జి వారి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
<u>ఎం.వి.ఓ.పి. నెం. 84/2024</u>

బిట్వీన్:
తాడిశెట్టి సాంబశివరావు **-పిటీషనర్**
మరియు
మాలజి ఏడుకొండలు & 2 Others **-రెస్పాండెంట్**
టు:

<u>1వ రెస్పాండెంట్:</u> మాలజి ఏడుకొండలు, తండ్రి: సుబ్బారావు @ సుబ్బయ్య, వయస్సు 44 సంవత్సరాలు, లారీ డ్రైవర్.
<u>అడ్రస్:</u> గండేపల్లి గ్రామం, కంచికచెర్ల మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్ (లారీ డ్రైవర్ బేరింగ్ నెం. AP 39 T 4789)

పై నెంబర్ గ్రంధములో మీరు 1వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మేము ఎన్నిసార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రికా ముఖముగా తెలియజేయునది ఏమనగా, **ది. 22-07-2024వ తేదీన** పై నెంబరు గ్రంధములో శ్రీ కోర్టు వారి ఎదుట మీ హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై నెంబరు గ్రంధములో మీ యొక్క పరోక్షముగా విచారించబడును.

మాగంటి లక్ష్మణ్‌కుమార్
కె.వి.ఎస్.సోమయాజి
ఏలూరు న్యాయవాదులు, ఏలూరు
ది.04-7-2024 సెల్: 9885279889

<u>పత్రికా ప్రకటన</u>

మహారాజశ్రీ ప్రధాన జిల్లా జడ్జి వారి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
<u>ఎం.వి.ఓ.పి. నెం. 84/2024</u>

బిట్వీన్:
తాడిశెట్టి సాంబశివరావు **-పిటీషనర్**
మరియు
మాలజి ఏడుకొండలు & 2 Others **-రెస్పాండెంట్**
టు:

<u>2వ రెస్పాండెంట్:</u> గాడిపర్తి వెంకట ప్రభావతి, భర్త: పెద బ్రహ్మయ్య, స్త్రీ, వయస్సు 49 సం॥లు, లారీ యజమాని.
<u>అడ్రస్:</u> డోర్ నెంబర్: 40-110, హనుమంతుపాలెం గ్రామం, నందిగామ మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్ (లారీ యజమాని బేరింగ్ నెం. AP 39 T 4789)

పై నెంబర్ గ్రంధములో మీరు 2వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మేము ఎన్నిసార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రికా ముఖముగా తెలియజేయునది ఏమనగా, **ది. 22-07-2024వ తేదీన** పై నెంబరు గ్రంధములో శ్రీ కోర్టు వారి ఎదుట మీ హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై నెంబరు గ్రంధములో మీ యొక్క పరోక్షముగా విచారించబడును.

మాగంటి లక్ష్మణ్‌కుమార్
కె.వి.ఎస్.సోమయాజి
ఏలూరు న్యాయవాదులు, ఏలూరు
ది.04-7-2024 సెల్: 9885279889

WANTED
పాత కృష్ణా జిల్లాలో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన డిప్లొమా EEE మరియు ITI ఎలక్ట్రీషియన్ అభ్యర్థులు కావలెను.
OC అభ్యర్థులు : 60% మార్కులు, రిజర్వేషన్ అభ్యర్థులు అయితే 50% మార్కులు కలిగి ఉండవలెను.
80966 50666
72076 65066

IN THE COURT OF THE HON□BLE IX ADDL. DISTRICT JUDGE, KRISHNA AT MACHILIPATNAM
I.A. 145/2020 in I.A. 164/2019 in O.S. 70/2018

Between :
Goli Sukanya .... Petitioner / Plaintiff
Vs
Sangisetti Seetharavamma and others
.... Respondents/ Defendants

టు :
శ్రీమతి చలసాని వెంకటరమణ, భర్త : మహేంద్ర శేషగిరిరావు, డోర్ నెం. 2-231/1, కూచిపూడి, బార్లపూడి రోడ్డు, చంటిగారి మిల్లు సందు, మొవ్వ మండలం, కృష్ణాజిల్లా.

పిటీషనరు తన ఫైనల్ డిక్రి పిటీషన్ I.A. 164/2019 లో వేరొక ఆస్థిని కలుపమని దాఖలు చేసిన పిటీషన్ I.A. 145/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అందని కారణంగా కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాము. కావున మీరు స్వయంగా గానీ లేక ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టుకు ది. 9-8-2024 నాడు ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచవలయును. లేనిచో మీ పరోక్షమున మీకు వ్యతిరేకంగా ఆర్డరు జారీ చేసెదరు.

(బై ఆర్డర్)

మచిలీపట్నం.
ది.5-7-2024.
ఇట్లు
కె.సత్యనారాయణమూర్తి
పిటీషనరు / వాది తరఫు ప్లీడరు.

విజయవాడ నగరపాలక సంస్థ

షార్టు టెండరు - కం - బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి. యస్1-110676/2023 **తేది : -07-2024**

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్స్ పై 2వ అంతస్తు నందు నూతనంగా నిర్మించబడిన 25 షాపులను టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

షెడ్యూలు వివరములు :-

కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్స్, 2వ అంతస్తు నందలి షాపులు

వ. నెం.	కేటగిరి	షాపు నెం.	ఒక్కొక్కషాపు విస్తీర్ణం చ.అ.లలో	ఆఫీసువారు నిర్ణయించిన అప్‌సెట్‌వాల్యూ గుడ్‌విల్ రూ.	ధరావత్తు (ఇ.ఎం.డి) రూ.	నెలసరి అద్దె రూ.	షెడ్యూల్ ఖరీదు + జిఎస్‌టి ఒక్కింటికి రూ.	లీజు కాల పరిమితి
1	2.	3.	4.	5.	6.	7.	8.	9.
1.	జనరల్ వారికి- 18 షాపులు	1,3 & 4	134	5,14,828/-	1,26,710/-	9,306/-		
		5 & 9	126	4,84,092/-	1,21,030/-	8,750/-		
		10	263	10,10,446/-	2,52,620/-	18,264/-		
		11,12, 13 & 14	100	3,84,200/-	96,050/-	6,944/-		
		15,18&19	94	3,61,148/-	90,290/-	6,528/-		
		17 & 20	196	7,53,032/-	1,86,260/-	13,611/-		
		21	175.57	6,74,540/-	1,68,640/-	12,192/-		
		23	79,29	3,04,632/-	76,160/-	5,506/-	3,000/-	3 సం॥
		24	83.79	3,21,921/-	80,480/-	5,819/-	+ 540	లు
2.		2	134	5,14,828/-	1,28,710/-	335/-	(జిఎస్‌టి)=	
3.	షెడ్యూల్ కులాలకు	7	126	4,84,092/-	1,21,030/-	315/-	3,540/-	
4.	(ఎస్.సి.)-4 షాపులు	16	94	3,61,148/-	90,290/-	235/-		
5.		22	79.29	3,04,632/-	76,160/-	196/-		
6.	షెడ్యూల్ తెగలకు	8	126	4,84,092/-	1,21,030/-	315/-		
7.	(ఎస్‌టి)-2 షాపులు	25	83.79	3,21,921/-	80,480/-	210/-		
8.	దివ్యాంగులకు (పిహెచ్‌సి) 1 షాపు	6	126	484,092/-	1,21,030/-	315/-		

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాల వ్యవధి ది.6-7-2024 నుండి 20-7-2024 వరకు
(ఉదయం 11 గం.ల నుండి సా॥ 4 గం.ల వరకు)
టెండరు దాఖలు చేయు సమయం : ది. 22-7-2024 ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 2. గం.ల వరకు
బహిరంగ వేలము నిర్వహించు సమయం : ది.22-7-2024 సాయంత్రం 4-00 గం.లకు

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయం ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

గమనిక : టెండరు తేది, సమయం, ప్రదేశం మార్పుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.

ఇట్లు
ఎస్టేట్ ఆఫీసర్

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 6 జూలై 2024

ఎల్‌ఎఫ్‌ఆర్ వద్ద కరకట్ట ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బుద్ధ ప్రసాద్

వనమహోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ : వన మహోత్సవ సన్నాహాల్లో భాగంగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పులిగడ్డ ఎల్‌ఎఫ్‌ఆర్ ప్రాంతంలో వన మహోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు పరిశీలించారు. శుక్రవారం కరకట్ట పక్కన ఎల్‌ఎఫ్‌ఆర్‌కు ఇరువైపులా మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు పరిశీలించి అనంతరం పులిగడ్డ ఆక్విడెక్టు కూడా పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ అతిథి గహంలో ఇరిగేషన్ డ్రైనేజీ ఉపాధి పథకం అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ డీఈ రావెళ్ళ రవి కిరణ్, డ్రైనేజీ ఇన్చార్జి డి ఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఏ ఎల్ అరుణకుమారి, ఏఈలు చిరంజీవి, కె శ్రీరామ్ జనార్ధన్ పాల్గొన్నారు

మొక్కలు తొలగిస్తున్న దృశ్యం

పిచ్చిమొక్కల తొలగింపు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో సర్పంచ్ పిల్లా అనిత రామావు అదేశాల ప్రకారం రోడ్లు, ఇళ్ల మధ్యలో పేరుకుపోయిన చెత్త చెదారం, పిచ్చి మొక్కలు తొలగింపు, డ్రైయిన్లు మరమ్మత్తులు కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. కుమ్మరకాలనీ , రైల్వే గేటు ప్రాంతాల్లో బుల్డోజర్ , పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది కలిసి పరిశుభ్రత చేశారు. గ్రామ సర్పంచ్ అనిత మాట్లాడూతూ.. సీజనల్ వ్యాధులు దష్టి పెట్టుకుని గ్రామ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్తా చెదారం , డ్రైయిన్లు పూడికతీత పనులు పిచ్చి మొక్కలు తొలగింపు తో పాటు గ్రామ ప్రజల ఫిర్యాదు పరిష్కారం కార్యక్రమం చేపట్టామన్నారు. రెండు మూడు రోజుల్లో గ్రామం మొత్తం పరిశుభ్రత కార్యక్రమం పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవో గూడవల్లి శ్యామల రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

ముందస్తు జాగ్రత్తలతో అతిసార దూరం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : గ్రామీణ ప్రాంతాలలో అతిసార వ్యాధి, కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జె. పావని తెలిపారు. మచిలీపట్నం మండలం గొల్లపాలెం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు అతిసారం, నీళ్ల విరేచనాలు వంటి వ్యాధులు ప్రబలకుండా కాచి చల్లార్చిన నీటిని తాగుట, ఆహార పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చిన్న పిల్లల్లో వచ్చే అతిసార వ్యాధిని నియంత్రించుటకు తల్లిదండ్రులు వద్ద వైద్య సిబ్బంది ఓ అర్ యస్, జింక్ మాత్రలను పంపిణీ చేస్తున్నామని, కావున అవసరమైనప్పుడు వారు వెంటనే వాటితో ఒఆర్‌యస్ ద్రావణాన్ని ఉపయోగించుకొని అతిసార వ్యాధిని నియంత్రించాలని అన్నారు. అలాగే చిన్న పిల్లలకు షెడ్యూల్ ప్రకారం పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలలోపు వేయించవలసిన వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా సమీప ఆరోగ్య కేంద్రంలో వేయించాలన్నారు. జిల్లా ఆరోగ్య విద్య, విస్తరణాధికారి బి. శివసాంబి రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులలో ప్రధానమైనవి డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా ,బోధకాలు ,మెదడువాపు వంటి వ్యాధులన్నారు. ఈ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన వీటిని నియంత్రించవచ్చున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు వారి ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగు నీరు నిలవ లేకుండా పారేవిధంగా చూసుకోవాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు ఇంటిలోనికి రాకుండా కిటికీలకు ,తలుపులకు జాలీలు బిగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కే .మురళి , జిల్లా ఆరోగ్య విద్య బోధకుడు బి. రాజేంద్ర కుమార్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పీవీ పరమేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యాధికారి డాక్టర్ జె. పావని

క్లౌడ్ కంప్యూటింగ్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు : క్లౌడ్ కంప్యూటింగ్ విత్ ఎడబ్ల్యుఎస్ నేర్చుకోవడం వల్ల కంపెనీలకు వర్చువలైజేషన్ ఆన్ డిమాండ్ వనరులను ఉపయోగించుకోవడానికి ఎక్కువగా అనుమతిస్తుందని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ యనమదల వరప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు గత 5రోజులకు గా నిర్వహించిన వర్క్ షాప్ ముగింపు సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరప్రసాద్ మాట్లాడారు. క్లౌడ్ సేవలను స్వీకరించడం దాని పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి సమర్థవంతమైన నిర్వహణ, ఆటోమేషన్ అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లౌడ్ కంప్యూటింగ్ నిపుణులు సిహెచ్ గోపిరాజ , కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి ఎస్ కె వి ప్రసాద్,డీన్ సిహెచ్ శాంతి రాణి,ఈ వర్క్ షాప్ కో ఆర్డినేటర్ బి త్రివిక్రమ రావు పాల్గొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్‌గా గుడివాడ అభివృద్ధి : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : "ఐ లవ్ గుడివాడ" కాన్సెప్ట్ ద్వారా మన ఊరిని క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడగా అభివద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శుక్రవారం గుడివాడలో క్రియాశీలకంగా ఉన్న స్వచ్ఛంద, సేవా సంస్థల ప్రతినిధులతో తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశమయ్యారు. "ఐ లవ్ గుడివాడ" కాన్సెప్ట్ ద్వారా క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడగా అభివద్ధి చేసుకొనేందుకు వివిధ సంస్థల నుండి సూచనలు కోరారు. రోడ్లపై పరిశుభ్రత పచ్చదనం పెంపొందించేలా తీసుకోవాల్సిన చర్యలపై సంస్థల ప్రతినిధులు పలు సలహాలు ఇచ్చారు. గుడివాడను ప్రాంతాలవారీగా దత్తత తీసుకొని పరిసరాల పరిశుభ్రతకు కషి చేస్తామంటూ పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడంతో ఆగస్టు 15వ తేదీన పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు సమావేశంలో తీర్మానించింది. వివిధ సంస్థల సభ్యులు బాగా పని చేసిన స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఏటా 5 లక్షలు, 3 లక్షలు, 2లక్షలు చొప్పున తమ వ్యక్తిగతంగా ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని ఎమ్మెల్యే రాము ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి, రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ , భారత్ వికాస్ పరిషత్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్, గుడివాడ వాకర్స్ అసోసియేషన్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ఉద్యోగులకు అండగా నిలవాలి

ప్రజాశక్తి-గన్నవరం : దళిత ఉద్యోగులకు అండగా నిలవడంతో పాటు ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టాలా కషి చేయాలని గన్నవరం దళిత ఉద్యోగులు పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాను కోరారు. శుక్రవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి దళిత ఉద్యోగుల సమస్యలపై మాట్లాడారు. దళిత ఉద్యోగుల సంఘం నాయకులు విక్టర్ బాబు, దేవరపల్లి ఏసుబాబు ఉన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎక్కువమంది గెలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దళిత ఉద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారికి అండగా నిలిచి ముందుకు నడపాలన్నారు. అనంతరం తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావును కలిశారు. అదేవిధంగా పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాదను మర్యాదపూర్వకంగా కలిశారు. దళిత ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని వారు చెప్పారని ఏసుబాబు తెలిపారు.

ఎరువుల షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఘంటసాల : రైతులకు అమ్మిన ఎరువులు, పురుగు మందులు విత్తనాలకు సంబంధించి పూర్తి వివరాలతో బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని మొవ్వ ఏడిఏ ఎస్.శ్యామల ఎరువుల షాపుల యజమానులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కొడాలి, శ్రీకాకుళం గ్రామాల్లోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల షాపులను ఏడిఏ, ఏవో కె.మురళీకష్ణతో కలసి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రూ.3,00, 240 విలువ చేసే 22.45 టన్నుల ఎరువులకు తగిన అనుమతి పత్రాలను అందజేసిన పిమ్మట మాత్రమే విక్రయాలు జరపాలని ఆదేశించి, సదరు ఎరువుల విక్రయాలను నిలపుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ స్టాకు బోర్డు వద్ద ఎరువులు, విత్తనాల స్టాకు, ధరల పట్టికను ప్రదర్శించాలని, పూర్తిస్థాయి అనుమతులు ఉన్న ఇన్ పుట్స్ మాత్రమే రైతులకు అమ్మాలని డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఏఏ జి.డయానా, జి.రవిచంద్ర పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు నుంచి మచిలీపట్నం కు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు కోడూరు కోడూరు ఎస్సై పి శిరీష తెలిపారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు చిట్టిప్రోలు సుబ్బారావు అనే వ్యక్తి ఆటో లో తరలిస్తున్న 400 కేజీల రేషన్ బియ్యాన్ని ఉల్లిపాలెం తెలుగు తల్లి విగ్రహం వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఆటోని సీజ్ చేసి అతనిపై కేసు నమోదుచేసినట్లు ఎస్.ఐ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ శిరీష

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో శ్రీ వెంకటేశ్వర థియోటర్ సమీపంలో ఉన్న శ్రీకష్ణా మెడికల్ డిస్ట్రిబ్యూటరును జిల్లా ఇన్చార్జ్ డ్రగ్ఇన్స్పెక్టర్ శ్రీరామమూర్తి శుక్రవారం తనిఖీచేశారు. మెడికల్ డిస్ట్రిబ్యూటింగ్ మందుల నిల్వలు, వాటికి సంబంధించి బిల్లులు తనిఖీమ చేశారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటర్స్ రికార్డులకు సంబందించి కొన్ని లో పాలు గుర్తించామని, మందుల నిల్వలకు సంబంధించి పరిశీలనలో తేలాల్సి ఉందని లోపాలను ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. కాగా సాధారణ తనిఖీకి వచ్చినట్టు తెలిపిన ఆయన పట్టణ పరిధిలో ఏఒక్క షాపు త నిఖీ చేయకుండా వెళ్లడం, కొందరు మందుల షాపుల యజమానులు ఆయన్ను కలవడం పలు విమర్శలకు తావిస్తోంది.

వేగంగా విద్యుత్ లైన్ల నిర్మాణం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నూతన విద్యుత్ లైన్లు విస్తరణ పనులు వేగవంతం చేసినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పులిగడ్డ శివారు పాతకోటలో నూతన విద్యుత్ స్తంభాలు వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పాతకోటలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం నూతన విద్యుత్తు లైన్లో ఏర్పాటు వేగవంతం చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈ సుబ్రమణ్యం టి ప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన డాక్టర్ జి.సృజనను మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను శుక్రవారం విజయవాడలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పలు అంశాలను కలెక్టర్‌తో చర్చించారు.

జంతువుల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తం

ప్రజాశక్తి-విజయవాడ: జంతువుల నుంచి మనుషులకు ప్రాణాంతకమైన వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, డా.బి.సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ, పశుసంవర్ధక శాఖ, ఎన్టీఆర్ జిల్లా, జీవకారుణ్య సంస్థ, భవానీపురం, సాయి బాబా సత్సంగ సేవ సమితి వారి సంయుక్త నిర్వహణలో నగరంలోని కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటరు, కె బి య న్ కాలేజ్ దగ్గర ఉదయం 7గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్యం ఆశ్రమం, ఐరన్ కాంప్లెక్స్ వద్ద ఉదయము 9 గంటలు నుండి మధ్యాహ్నం 12 గంట వరకు వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నట్లు నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్), డా. పి.రత్నావళి తెలిపారు. ప్రాణాంతక వ్యాధులైన ర్యాబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ర్యాబిస్ వ్యాక్సిన్ మొట్ట మొదటిగా 1885లో జులై 6న లూయిస్ పాశ్చర్ సైంటిస్ట్ మనుషుల్లో తొమ్మిదేళ్ల బాలుడిపై ప్రయోగించి ఘన విజయం సాధించారన్నారు. ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యునిగా కర్లపాటి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వుమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యునిగా కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావును నియమించారు.

ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధికారి ఎం రమేష్ బాబు నియామక పత్రాన్ని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు మరొక బాధ్యత పెరిగినట్లుగా పేర్కొన్నారు. కమిటి చైర్మన్ గా సిహెచ్ భవాని, వెంకటరజిని, టి శోభ అడ్వకేట్ సభ్యులుగా సేవలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కోకన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు కొండపల్లిలో గురువారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. శ్రీకాంత్‌ను పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కల గాంధీ, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

పది అతిసార కేసులు నమోదు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ప్రాంతంలో కొత్తగా పది కేసు దయేరియా కేసులు నమోదైనట్లు వైద్యులు తెలిపారు. వీరిలో వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన సిహెచ్ యామిని, షేక్ మస్తాన్ బీ, కంభంపాడు గ్రామానికి చెందిన పాశం బెనర్జీ, జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామానికి చెందిన బి బాల్య, కలిసి రాణి, చిల్లకల్లు గ్రామానికి చెందిన సోంపాక నవ్య, ఆమె నెలల కుమార్తె, షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన బరిగెల నాగేశ్వరి, గండ్రాయి గ్రామానికి చెందిన బాతుల నరసింహారావు, తొర్రగుంటపాలెంనకు చెందిన జి కోటేశ్వరి డయేరియా బారినపడ్డారు.

జగ్గయ్యపేటలో డిఎంహెచ్ఒ పర్యటన

జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లో డయేరియా కేసులు నమోదైన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం.సుహాసిని పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. మండలంలోని షేర్ మహ్మద్ పేట, చిలకల్లు, వత్సవాయి మండలంలోని మక్కపేటలలో వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయని, జగ్గయ్యపేట నియెజకవర్గంలో మూడు డయేరియా కేసులు నమోదయ్యాయని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా యం సుహాసిని షేర్ మహమ్మద్ పేట వైద్య శిబిరాన్ని సందర్శించారు. అక్కడ మంచినీటి సరఫరా చెరువు దగ్గర బావిని సందర్శించడం జరిగినది. మండల అధికారులకు, పంచాయతీ సిబ్బంది కి తగు సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సుహాసిని సి.హెచ్.సి జగ్గయ్యపేటలో వైద్య బందాలకు దిశా నిర్దేశం చేశారు. చికిత్సలో ఉన్న రోగులు యెగ క్షేమంలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అన్ని విభాగాలు సమన్వయంతో నివారణా చర్యలు తీసుకోవాలని కోరారు. జగ్గయ్యపేటలో డయేరియా అదుపులో ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసి మరియు టిబి అధికారిణి డాక్టర్ జె.ఉషారాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అమత, డిప్యూటీ డియంహెచ్ఓ డా. ఇందుమతి, సి.హెచ్.సి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టప్పర్‌వేర్ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఎపి ఎండి హేమవతిరాజ్యలక్ష్మి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత స్యూటీ ట్రైనింగ్ క్యాంపు ముగింపు సందర్భంగా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన హేమవతి రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే దిశగా అడుగులు వేయాలన్నారు. ఆ క్రమంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు సమాజంలో ముందుకు సాగాలని సూచించారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం తమ కళాశాల ఉమెన్స్ స్టడీ సెంటర్ విభాగం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు టీ. విజయలక్ష్మీ, సెంటర్ కన్వీనర్ వీ. శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 47వ డివిజన్‌కు చెందిన జనసైనికుడు చిట్ల సతీష్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సతీష్ భౌతికకాయాన్ని జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్, ఎమ్మెల్యే సుజనా పిఎస్ పత్తిపాటి శ్రీధర్ సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుని భార్యను పరామర్శించి తిరుపతి సురేష్ రూ.10 వేలు, ఎమ్మెల్యే కార్యాలయం నుంచి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, రత్నకుమారి, మహంకాళి, నరేష్ పాల్గొన్నారు.

శాకాంబరీదేవి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకూ జరగనున్న శాకాంబరీదేవి ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా చేపట్టినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ఆషాడ మాస మహోత్సవాలు, శాకాంబరీ దేవి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఇఓ రామారావు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

52వ డివిజన్‌లో ప్రజాదర్బార్

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) డివిజన్ పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం శుభోదయం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్యలను కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలు త్రాగునీటి సమస్య బాగా వుందని, ఒక్క పూట మాత్రమే నీరు వస్తున్నాయని తెలిపారు. కొండ ప్రాంతం పాములు వస్తున్నాయని, చెట్లు బాగా పెరిగిపోయాయని, వాటిని కొట్టించాలని కోరారు. కొండ పైభాగానికి నీరు రావటం లేదు అని, పైపులు లీకులు అవుతున్నాయని, మెట్ల మార్గం శిథిలమయ్యాయని వాటిని బాగుచేయించాని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. మరీ ముఖ్యంగా కుక్కలు బెడద ఎక్కువగా ఉన్నదని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి, కాలువాల మరమత్తులు చేయటం లేదని కూడా ఫిర్యాదు చేశారు. చెత్త తీసుకువెళ్ళే మున్సిపల్ సిబ్బంది రోజు రావటం లేదని వాపోయారు. కొత్త

పెన్షన్లు ఇప్పించాలని స్థానికులు కోరడం జరిగింది. కార్పొరేటర్ చంటి సమస్యలన్నీ ఎంపి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మురుగు నీరు నిల్వ ఉండడం వలన దోమలు వద్ధి చెందుతాయని అందువలన మురుగునీరు నిలవ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు లేని నగరంగా చేసుకోవాలని, వ్యర్థ పదార్థాలు టబ్‌లో వేసి కార్పొరేషన్ సిబ్బందికి అందించాలని, కాలువలో చెత్త వెయ్యరాదని కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు ప్రజలను కోరారు.

నగర అధ్యక్షునిగా బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-భవానీపురం

ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ విజయవాడ నగర అధ్యక్షునిగా పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురంకు చెందిన పెదప్రోలు బాలసుబ్రమణ్యం నియమితులయ్యారు.

అసోసియేషన్ ఫౌండర్ జైన్ కుమార్, జాతీయ కార్యదర్శి జగదీష్ ఆచార్య 2022-24 వరకు రెండు సంవత్సరాల కాల పరిమితి పూర్తయింది. ఈ సందర్భంగా విజయవాడ నగర అధ్యక్షుడిగా మరొకసారి బాలసుబ్రమణ్యాన్ని నియమిస్తున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా విజయవాడ సిటీ యూత్ ప్రెసిడెంట్ పెదప్రోలు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ అభివద్ధి కొరకు కృషి చేస్తానని చెప్పారు.

డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం

మైలవరంలోని డాక్టర్ లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లిబి2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీలో ప్రవేశించడానికి ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని హనిమిరెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇళ్ళ రవి తెలిపారు.తమ కళాశాల నందు బిఎ హానర్స్, ఎకనామిక్స్ బికాం, కంప్యూటర్ అప్లికేషన్స్, బిబిఎ హానర్స్ లాజిస్టిక్స్, బిఎస్‌సి ఆనర్స్ బొటనీ, బిఎస్‌సి కెమిస్ట్రీ, బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్, బిఎస్‌సి డేటా సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు అవసరమైన డిజిటల్ లైబ్రరీ, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, యూత్ రెడ్ క్రాస్,డిజిటల్ ఆడిటోరియం,ప్లేస్మెంట్ సెల్, ఓపెన్ జిమ్, స్మార్ట్ క్లాస్ రూమ్స్, కెరియర్ గైడెన్స్ సెల్‌తో పాటు అతి తక్కువ ఫీజులు, స్కాలర్షిప్స్ సౌకర్యం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో బోధించే కోర్సులతో కూడిన బ్రోచర్‌ను శుక్రవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థుల నడుమ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రంగారావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీరు కలుషితం కాకుండా చర్యలు : కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలో ఎక్కడ కూడా మంచినీరు కలుషితమై అతిసార ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో అతిసారా వంటి వ్యాధులు ప్రబలకుండా శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లాలో విస్తతంగా పర్యటించి మంచినీటి జలాశయాలను పరిశీలించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ మచిలీపట్నం మండలం సుల్తానగరంలో ఉపరితల జలాశయాన్ని పరిశీలించారు. గ్రామంలో కుళాయి కనెక్షన్లు, ట్యాంకులు పరిశుభ్రం, బ్లీచింగ్ స్టాకు, క్లోరినేషన్, మోటార్ లీకేజీలకు సంబంధించిన రికార్డులను వారు తనిఖీ చేశారు. పక్కనే నివసిస్తున్న చిట్టిబొమ్మ దుర్గా ప్రసాద్ అనే వ్యక్తిని ట్యాంకును శుభ్రం చేస్తున్నారా లేదా మంచినీరు ఎలాగుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారంలో రెండు రోజులు నీరు బాగుంటుందని మిగతా రోజుల్లో పచ్చగా ఉంటున్నాయని చెప్పడంతో ఆ నీటిని తెప్పించుకొని ప్రయోగశాలలో పరీక్షలు చేయించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశిం చారు. మంచినీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అంతవరకు నీటిని కాచి వడగట్టి తాగాలని కలెక్టర్ గ్రామ స్తులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గూడూరు మండలం తరకటూరు గ్రామంలోని ఆకుమర్రు తో పాటు 19 గ్రామాలకు మంచినీటి సరఫరా చేసే సమగ్ర మంచినీటి పథకాన్ని పరిశీలిం చారు. నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం పామర్రు మండలంలోని బల్లి పర్రు గ్రామంలోని ఉపరితల జలాశయాన్ని పరిశీలించి ట్యాంకును ఎలా తప్పకుండా శుభ్రం చేస్తున్నారా లేదా అని విచారించి, అక్కడున్న సంబంధిత ట్యాంకుల రికార్డులను తనిఖీ చేశారు. ఉయ్యూరు మున్సిపాలిటీ లోని గాంధీ సదన్ ప్రాంతంలో ఉన్న ఉపరితల జలాశయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ట్యాంకును ఎప్పుడు శుభ్రం చేశారని మునిసిపల్ కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఉయ్యూరు ఆర్డిఓ డి. రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, పామర్రు, ఉయ్యూరు తహసీల్దార్లు పల్లవి, గురుమూర్తి రెడ్డి, డి ఈ నటరాజు, ఏఈ నాగరాజు, విఆర్‌ఓ ఏ బాలాజీ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ సహాయకులు రాజా, ఇతర అధికారులు పాల్గొన్నారు .

మంచినీరు పరిశీలిస్తున్న కలెక్టర్

మాట్లాడుతున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

ప్రజలకు మెరుగైన సేవలందించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు కషి చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం గన్నవరం ఎంపీడీఓ కార్యాలయంలో విద్యాశాఖ, రెవెన్యూశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు క్వాలిటీ విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వారి పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో అనేక సమస్యలు ఉన్నాయని, రైతుల సమస్యలతో పాటు సాధారణ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కార విషయంలో రైతులను ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని చెప్పారు. ఈ సమావేశంలో గన్నవరం మండల తాహసిల్దార్ పవన్ కుమార్, ఎంపీడీవో సత్యకుమార్, డి. వై. ఈవో పద్మరాణి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : కౌలు రైతులకు భూ యజమాని అనుమతి లేకుండా గ్రామ సభలు నిర్వహించి కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో నూతనంగా అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పాత పద్ధతిలో భూ ఆధీక్రత చట్టాన్ని అనుసరించి గుర్తింపు కార్డులు ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందజేసేందుకు కౌలు రైతులతో సంతకాల సేకరించారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా వెంకటేశ్వ రరావు, ఎం సంతోష్ కుమార్,పి నాని, ఎన్ రవి, చార్లెస్,లాజరు, ఆశీర్వాదం, ఇమానియేలు తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వల్లో దోమల మందు పిచికారీ

• ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని పలు గ్రామాల్లో మురుగు కాలవల్లో దోమల నియంత్రణకు శుక్రవారం మందు కొట్టే కార్యక్రమం పంచాయతీ అధికారులు చేపట్టారు. మండలం లోని టెంపుల్ గ్రామంలో పంచాయతీ సర్పంచ్ కొలుసు శిరీష, ఆరోగ్య శాఖ సిబ్బంది కాలవల్లో దోమల నియంత్రణకు మందు చల్లించారు. మురుగు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజాశక్తిలో ప్రత్యేక కథనం వచ్చింది. దానికి ఆరోగ్య శాఖ స్పందించింది. మందు స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సర్పంచ్ పాల్గొన్నారు. అదేవిధంగా కేసరపల్లి గ్రామంలోనూ దోమల నియంత్రణకు మందు చల్లారు. బివి గూడెం గ్రామంలో మురుగు కాలువలను శుభ్రం చేయించారు. దోమల మందు కాలవలలో పిచికారి చేశారు.

తెంపల్లిలో దోమల మందు కొడుతున్న దృశ్యం

డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు వీరకుమారికి డాక్టరేట్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకురాలుగా పనిచేస్తున్న అన్నపురెడ్డి వీర కుమారికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేటును ప్రధానం చేసింది. యూనివర్సిటీలో అర్థశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ ఎం కోటేశ్వరరావు పర్యవేక్షణలో ఆమె సమర్పించిన పరిశోధన గ్రంథమునకు డాక్టర్ ఇచ్చినట్లు పరిశోధనా విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి కిరణ్మయి తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లాలో కోళ్ల పెంపకం సమస్యలు అవకాశాలు' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రకటించారు. వ్యవసాయ రంగంలో నిరుద్యోగతను తగ్గించి ఉపాధి అవకాశాలు పెంపొందించుటకు, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయుటకు రిస్కు ఎక్కువ అయినప్పటికీ లాభాలు ఎక్కువ పొందే అవకాశం ఎక్కువ పల సాయం పొందే అవకాశం వాళ్ల పెంపకం అని గ్రామీణులకు ఉపయుక్తమని అంశాలతో పాటు లోతైన పరిశోధన అంశాలను దీనిలో వివరించారు. ఇంతవరకు 20 జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. దీనితో వీర కుమారికి డ్రాక్టర్ రాగా ఆమెను యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ కే మధుబాబు, పర్యవేక్షకులు ప్రొఫెసర్ ఏం కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఇళ్లల్లో ఉన్న నీటి తొట్టెలను వారానికి ఒకసారి శుభ్రపరచటం ద్వారా పలు ప్రాణాంతక వ్యాధులు బారిన పడకుండా రక్షించుకో గలమని చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారి, పంచాయతీ కార్యదర్శి పేర్ని మాధవేం ద్రరావులు ప్రజలకు సూచించారు. స్థానిక ఎస్టి కాలనీలో గ్రామపంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డ్రైనేజీల్లో ఇతర గుంటల్లో మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు బయటికి పోయేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగ్నివీర్ వాయు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అగ్నివీర్ పథకంలో భాగంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఇండియన్ ఎయిర్ఫోర్స్ లో పనిచేసేందుకు కనీసం 50 శాతం మార్కులతో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో ఇంటర్మీడియట్(10ం2)/ ఇంటర్మీడియట్(సైన్స్ కాని ఇతర సబ్జెక్టులు)/ ఇంటర్ ఒకేషనల్. లేదా మూడేళ్ల ఇంజినీరింగ్ డిప్లొమా(మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ ఆటోమొబైల్/ కంప్యూటర్ సైన్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)/ తత్సమాన ఉత్తీర్ణత. నిర్దిష్ట శారీరక దారుఢ్య/ వైద్య ప్రమాణాలు కలిగి ఉండాలి అని ఆయన తెలిపారు.ఈ ఉద్యోగాలకు ఆన్లైన్లో http://agnipathvayu.cdac.in లింక్ ద్వారా జూలై 8 వ తేదీ నుండి 28 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అర్హత గల అవివాహిత పురుషులతో పాటు, మహిళా అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. అదే విధంగా ఎంపిక ప్రక్రియ మూడు విధాలుగా ఉంటుంది అని ఫేజ్-1(ఆన్‌లైన్ రాత పరీక్ష), ఫేజ్-2(ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, అడాప్టబిలిటీ టెస్ట్-1, అడాప్టబిలిటీ టెస్ట్-2), ఫేజ్-3(మెడికల్ ఫిట్‌నెస్ టెస్ట్), ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు అని ఆయన పేర్కొన్నారు.

పెట్రోల్ బంకు తనిఖీ

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామా నగరంలో ఉన్న పెట్రోల్ బంకును శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. బంకులో పెట్రోల్, డీజిల్ నాణ్యత, బంకు నిర్వహణ తీరు పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్ఓ వీ.పార్వతి, తహసీల్దార్ బీ.సుమతి, లీగల్ మెట్రాలజీ జిల్లా ఏసీ టీ.రాజేంద్రప్రసాద్, జిల్లా ఇన్స్ పెక్టర్ ఈశ్వరరావు, ఇంచార్జి ఆర్ఐ ఘంటసాల కష్ణమోహన్, డీఎస్ఓ కార్యాలయ డీటీ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలు బంకులు తనిఖీ చేస్తున్న జెసి

నాసా స్పేస్ కాంపిటీషన్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు : నాసా స్పేస్ కాంపిటేషన్లో లో జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో ఉయ్యూరు శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారు. ఈసందర్భంగా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజేతలు చరణ్ తేజ్, హరిత్రినాథ్, స్వరణ్ తేజ్, హితేశ్, శ్రావణి, సోఫియా, హిమవర్షిత్, జయశ్రీ, దుర్గాసాయి ప్రసాద్ బందాన్ని ప్రిన్సిపాల్ ఆర్వి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో తతీయస్థానం సాధించడం గర్వకారణమన్నారు. ఏజీఎం మురళీకష్ణ, ఆర్ఎ ధీరేంద్ర, ఎకడమిక్ కో-ఆర్డినేటర్ భానుప్రకాశ్, అశోక్, డీన్ శివకుమార్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

టిడిపిలోకి వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మున్సిపల్ వైసీపీ కౌన్సిలర్‌లు బాపట్ల సాంబయ్య, అచ్చి దివ్య, విశ్వనాథ పల్లి వాణి, 9వ వార్డు

వైసిపి ఇంచార్జ్ విశ్వనాథపల్లి కృపారావు గురువారం రాత్రి నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య సమక్షంలో టిడిపిలో చేరారు. దీంతో గతంలో వైసిపి కైవసం చేసుకున్న నందిగామ మున్సిపాలిటీ ఇప్పుడు పూర్తిగా టీడీపీ వంశం అయ్యింది. ఇప్పుడు చేరిన ఇద్దరు కౌన్సిలర్‌లతో కలిసి టిడిపి బలం 11కు చేరింది. అభివృద్ధికి మద్దతుగా వైసీపీని వీడి ఎమ్మెల్యే సౌమ్య నాయకత్వంలో నందిగామ ప్రగతి పథంలో ప్రయాణిస్తుందన్న నమ్మకంతో టీడీపీలో చేరినట్లు కౌన్సిలర్లు మీడియాకు తెలిపారు.

ఎంఎల్ఎ సౌమ్యకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: జగన్ సర్కార్ ఇసుక విధానం కారణంగా ఐదేళ్ల పాటు.. భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అవస్థలు పడ్డారు అని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు తురక రామస్వామి, గౌరవాధ్యక్షులు పీతాన్ మేస్త్రి, మరియు కార్మికులు తంగిరాల సౌమ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న టిడిపి నాయకులు ఏచూరి రాము, కౌన్సిలర్ గద్దె ఝూన్సీ, న్యాయవాది కరీముల్లా పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం : కమిషనర్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సాధారణ కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో డయేరియా అని భయపడి హాస్పిటల్ లో చేరుట

జరుగుచున్నదని వారు అదేరోజు చికిత్స పొంది డిశ్చార్జ్ అవ్వటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేసు నమోదు అయిన పరిసర ప్రాంతములలో ప్రత్యేక పారిశుద్ధ్యం నిర్వహించి, స్ప్రేయింగ్, ఫాగింగ్, బ్లీచింగ్ చల్లించుట జరుగుచున్నదని, ప్రజలు నాన్ వెజ్ ఆహారం భుజించకుండుట, నీళ్లను మరిగించి చల్లార్చిన త్రాగునీరు ఉపయోగించుట, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఏఎన్ఎం సూచనలు తప్పక పాటించలని, అర్ ఓ ప్లాంట్ వారు కూడా తప్పక వాటర్ శాంపిల్స్ పరీక్షలు చేయించాలని సూచించారు. ఖాళీ స్థలాల ఎత్తు చేసి నీరు నిలువ ఉండకుండా చదును చేసుకోవాలని సూచించారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-నందిగామ: నగర పంచాయితీ వారు ఇంకుడు గుంతల ఆవశ్యకతను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్యపరచి ప్రతి

ఇంటితో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసే విధంగా మరియు నందిగామ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) లో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంధ్ర నాథ్, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్, సభ్యులు రాయపాటి రవీంధ్ర వినతిపత్రాన్ని అందించారు. భూగర్భ జలాలు తగ్గిన కారణంగా, బోర్ వెల్స్ ఎండిపోవడం వలన, నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని వివరించారు. ఇంకుడు గుంతల అంశంతో పాటు నందిగామ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుపై అధికారులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని తంగిరాల సౌమ్య తెలిపారు.

పిపిఎస్ మోటార్స్ రికార్డు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతి పెద్ద ఆటోమొబైల్ గ్రూపులో భాగమైన పిపిఎస్ మోటార్స్ 40 వేల ఫోక్స్ వేగన్ వాహనాలను విక్రయించడం ద్వారా చారిత్రాత్మక మైలు రాయిని చేరుకుందని సంస్థ రీజనల్ ఇంఛార్జి బి.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక రికార్డు నమోదు చేయడం ద్వారా మొదటి బహుళ రాష్ట్ర డీలర్ గా అవతరించిందని అన్నారు.ఫోక్స్ వేగన్ వాహనాల కోసం అతి పెద్ద టచ్ పాయింట్లు గల నెట్వర్క్‌గా పిపిఎస్ మోటార్స్ అవతరించింది అని తెలిపారు.మన రాష్ట్రంతో పాటు పలు రాష్ట్రాల్లో నెట్వర్క్ విస్తతంగా కలిగివుందని, 33 పైగా టచ్ పాయింట్‌లను కలిగి ఉందన్నారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికల బరిలో ఏడుగురు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ స్థాయి సంఘం (స్టాండింగ్‌కమిటీ) నూతన సభ్యుల ఎన్నిక ఈనెల 9వ తేదీన జరుగుతుందని నగరపాలకసంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ తెలిపారు. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే నాటికిపోటీలో ఏడుగురు అభ్యర్థులు (కార్పొరేటర్లు) ఉన్నారు. స్టాండింగ్ కమిటీకి ఆరుగురు మాత్రమే సభ్యులుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈ సారి స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక అనివార్యమైంది. నామినేషన్లు ఉపసంహరణ నాటికి విఎంసిలోని అధికార వైసిపి తరుపున ఆరుగురు అభ్యర్థులు(కార్పొరేటర్లు) ఉండగా, టిడిపి తరుపున ఒకరు నామినేషన్ వేశారు. ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి (శుక్రవారం మద్యాహ్నం 3 గంటల) వైసిపికి చెందిన మరో ఇద్దరు అభ్యర్థులు (కార్పొరేటర్లు) వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు (కార్పొరేటర్లు), వైసిపి తరుపున అంబడిపూడి నిర్మలకుమారి, ఇసరపు దేవి, బాపతి కోటిరెడ్డి, భీమిశెట్టి ప్రవల్లిక, మహమ్మద్ ఇర్ఫాన్, వల్లూరి ఎన్‌డిఎస్‌మూర్తి ఉండగా, టిడిపి తరుపున చెన్నగిరి రామమోహన్‌రావు పోటీలో ఉన్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ 1981లో ఏర్పడిన దగ్గర నుంచి ఇప్పటి వరకు స్టాండింగ్ కమిటీకి నూతన సభ్యుల ఎన్నిక ఏనాడు జరగలేదు. కానీ ఈ సారి స్టాండింగ్ కమిటీకి సభ్యుల ఎన్నిక కోసం అభ్యర్థుల మధ్య పోటీ జరుగుతుంది. ఇటువంటి పరిణామం పట్ల నగరపాలక సంస్థలో పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. అయితే రాష్ట్రంలో జరిగిన రాజకీయ మార్పులు, విజయవాడ నగరంలో టిడిపి కూటమికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు నూతనంగా ఎన్నిక కావడంతో నగరపాలక సంస్థ రాజకీయాలపై కూడా ఆ ప్రభావం పడింది. స్టాండింగ్ కమిటీలో ఆరుగురు సభ్యులుంటారు. ఈ కమిటీ సభ్యులకు ఏడాది కాలపరిమితి. ప్రతి ఏడాది కొత్త సభ్యులు ఎన్నికవతుంటారు. విఎంసిలోని అధికారపక్షం సభ్యులే సహజంగా స్టాండింగ్ కమిటీకి ఎన్నికవుతూ వస్తుంటారు. సంఖ్య రిత్యా అధికారపక్షం సభ్యులు ఎక్కువుగా ఉన్నందున వారే స్టాండింగ్ కమిటీలో కూడా ఉంటారు. అయితే గడిచిన ఈ మూడేళ్ల కాలంలో అధికార వైసిపికి చెందిన సభ్యులే స్టాండింగ్‌కమిటీలో కూడా ఉంటూ వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఈ స్టాండింగ్ కమిటీ సభ్యుల కాల పరిమితి పూర్తి అయింది. ఈ నెల 9వ తేదీతో నూతన కమిటీకి సభ్యుల ఎన్నిక జరగాల్సి ఉంది. ఇప్పటి వరకు జరిగిన ప్రొసెస్ ప్రకారం అయితే వైసిపి అభ్యర్థులే (కార్పొరేటర్లు) ఆరుగురు నూతన సభ్యులుగా సహజంగా ఎన్నికయ్యేవారు. కానీ ఈ సారి టిడిపి వ్యూహాత్మకంగా వ్యవహరించిందని చెప్పక తప్పదు. స్టాండింగ్ కమిటీలో తమ పార్టీ కార్పొరేటర్లకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని ఆపార్టీ ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీకి గత నెల చివరిలో వినతిపత్రం అందజేయడమే కాక, 32వ డివిజన్ టిడిపి కార్పొరేటర్ చెన్నగిరి రామమోహన్‌రావును పోటీకి దింపారు. సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సూచనల మేరకు రామోహన్‌రావును స్టాండింగ్ కమిటీకి పోటీలో ఉంచారు. నిబంధనల ప్రకారం స్టాండింగ్‌కమిటీకి సభ్యుడిగా ఎన్నిక కావాలంటే 32 మంది కార్పొరేటర్ల మద్దతు ఉండాలి. కానీ విఎంసిలో టిడిపికి కేవలం 13 మంది మాత్రమే ఉన్నారు. మరో 20 మంది కార్పొరేటర్ల మద్దతు అవసరం ఉంది. అయినా మారిన రాజకీయ మార్పుల నేపథ్యంలో టిడిపి తమ కార్పొరేటర్‌ను ఎన్నికల బరిలో ఉంచడంతో అనివార్యంగా ఈ నెల 9న పోలింగ్ నిర్వహించక తప్పడం లేదు.

కౌలురైతుల సమస్యలపై ఎంఎల్ఎకు వినతి

ప్రజాశ్తి-జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కౌలు రైతుల సమస్యలపై శుక్రవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా నేరుగా భూమి సాగు చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2011 భూ ఆధీకృత కౌలు రైతు చట్టంలో మార్పు చేసి భూమి యజమాని అనుమతి తప్పనిసరి చేయడంతో అనేకమంది కౌలు రైతులకు కౌలు కార్డులు రాక ఇబ్బందులు ఎదుర్కొని వ్యవసాయ సాగు చేయటం జరిగిందని అన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కౌలు రైతుల రక్షణ కోసం 2011లో ఏర్పాటు చేయబడిన భూ ఆధీకృత చట్టం ద్వారా భూమి యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, అదే విధంగా బ్యాంకులు ద్వారా ఋణాలు మంజూరు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని, కౌలు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ తప్పనిసరిగా కౌలు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జగ్గయ్యపేట మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు, సయ్యద్ మస్తాన్ వలి, షేక్ మదర్, షేక్ కాసులు, ఉమ్మడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ: షాపులో పని చేస్తున్న ఎంప్లాయిస్, గుమస్తాలకు కనీస వేతనాలు సవరించి, చట్టం చేసి దానిని అమలు పరచాలని షాపు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నేతలు కోరారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనాలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి సవరించాల్సిన చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వెల్ఫేర్ కమిషనర్ ఎ రాణిని విజయవాడ షాపు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి వెంకటేశ్వరరావు, వై సుబ్బారావు ఇతర నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, సుబ్బారావు మాట్లాడుతూ... కనీస వేతనాలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సవరించాల్సిన (అవసరం) చట్టం ఉన్నా కానీ, దానిని ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాలని ప్రభుత్వం నిర్ణయించడం అత్యంత దారుణమని అన్నారు. ఇటువంటి నేపద్యంలో గత 15 సంవత్సరాలుగా కలిసి వేతన సవరణ ఉసే లేదని, ఫలితంగా షాపు ఎంప్లాయిస్ అనేక రూపాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విజయవాడ నగరంలో షాపు ఎంప్లాయిస్, గుమస్తాలు వేలాది మంది పని చేస్తున్నారని వారికి కనీస సదుపాయాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా షాపుల్లో పని చేస్తున్న మహిళా కార్మికులు, షాపు ఎంప్లాయిస్‌కు కనీస మరుగుదొడ్డి సదుపాయం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. షాపుల్లో కూర్చోవడానికి వీలు లేదని, రోజంతా నిలబడే పని చేయాల్సి వస్తుండటంతో అనేక రోగాలకు గురికావాల్సి వస్తోందని అన్నారు.కేరళ ప్రభుత్వ తరహాలో వివిధ వ్యాపార వాణిజ్య సంస్థలో షాపింగ్ మాల్స్ లో వ్యాపారం లేనప్పుడు కూర్చునే అవకాశం కల్పించాలని, దీనిని చట్టం చేసి అమలుపరచాలని కోరారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో కార్మిక సంక్షేమండల ద్వారా కార్మికులకు

వెల్ఫేర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రావాల్సినటువంటి పథకాలు ఏమి కూడా అమలు చేయలేదన్నారు.కనీసంగా సంక్షేమ బోర్డులో వున్న డబ్బులు కూడా గత ప్రభుత్వం దారి మళ్ళించిందని అన్నారు.నవరత్నాలు అమలు చేస్తున్నామనే పేరుతో షాప్ గుమస్తాలకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదన్నారు. ఇటువంటి పరిస్తితుల్లో మరలా సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు రావాల్సినటువంటి సంక్షేమ ఫలాలు, పథకాలు అందించాలని,అర్హాత కలిగిన వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. శ్రామిక మహిళలకు సులభ కాంప్లెక్స్ లో మినిమమ్ చార్జెస్ తో నెలవారీ కార్డులు ఇప్పించాలని కోరారు. రోజు రోజుకు పని భారం పెరిగిందన్నారు. కనీస కూలి, వేతనాలు అమలు కావడం లేదని అన్నారు. పని ప్రదేశాల్లో షాపుల్లో పని చేస్తున్న మహిళా ఎంప్లాయిస్, గుమస్తాలకు రక్షణ కూడా కరువైందని, అనేక రూపాల్లో వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. ఇప్పటికయినా షాపు ఎంప్లాయిస్ సమస్యలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వారికి న్యాయం చేయాలని కోరారు. దీనిపై వెల్ఫేర్ కమిషనర్ రాణి మాట్లాడుతూ...యూనియన్ నేతలు ఇచ్చిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేటట్లు చూస్తానని హామీనిచ్చారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామంలో ప్రస్తుతం విష జ్వరాలు విస్తారంగా వ్యాప్తి చెందుతున్న కారణంగా అందులోనూ వర్షాలు కురుస్తున్నందున రోడ్ల పక్కన నీరు నిల్వ ఉండుట వలన దోమల బెడద ఎక్కువ అవుతుంది. దీనివలన త్వరగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని వెంటనే స్పందించిన సర్పంచ్ రాయల నాగరాణి ఆదేశాల మేరకు దళితవాడ ఏరియాలో రెండు రోజుల నుండి రహదారులకు వాటర్ ట్యాంకులకు బ్లీచింగ్ మరియు క్లోరినేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు రాయల సురేష్ మరియు వైద్య సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

కొలికపూడికి అగ్రిగోల్డ్ బాధితుల వినతి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన నివాస వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో అగ్రిగోల్డ్ బాధితులు తమకు రావాల్సిన డిపాజిట్ సొమ్మును ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తమను మోసం చేసిందని తమగోడును వెల్లిబుచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంద్ర వీరభద్రం, కాంతా రావు, చంద్రయ్య, రాజా, వెంకటేశ్వరరెడ్డి, ప్రసాదు, సిపిఐ నాయకులు ఎస్. కె.నాగుల్‌మీరా, సుభాని, వెంకట్, ఉదయ్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు కిట్లు పంపిణీ

స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ చేస్తున్న మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి చల్లపల్లి : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక నారాయణరావు నగర్ కాలనీలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల , కళాశాలలో 640 మంది విద్యార్థినులకు స్టూడెంట్ కిట్స్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్ధప్రసాదుకు విద్యార్థినులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబాల్లో జన్మించినా ప్రతిభతో గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థినులను అభినందించారు. విద్యారంగంలో బాలికలే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విశేష ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పైడిపాముల అరుణ కుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఏర్పాటుకు కృషి చేస్తామని అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం మోపిదేవి జడ్పీ హైస్కూలులో స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తే సత్ఫలితాలు వస్తాయని, ఈ అంశంపై ఇటీవల నియోజకవర్గ సమీక్షలో జిల్లా కలెక్టరుతో చర్చించినట్లు తెలిపారు. జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రావి ప్రభుదాస్, వైస్ ఎంపీపీ నడకుదుటి జనని కుమారి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, తహసీల్దార్ శ్రీవిద్య, ఎంఈఓ దుర్గా సాగర్ పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పరిశుభ్రతపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నెప్పల్లి గ్రామాన్ని జిల్లా మలేరియా అధికారి రామారావు సందర్శించి గ్రామంలో దోమల నిర్మూలనకు తీసుకొంటున్న చర్యలు తదితర అంశాలను స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసం సందర్భంగా స్కూల్ నందు విద్యార్థులకు దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వర్షాకాల ప్రారంభ దశలో వున్నందున దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు వహించాలని, దోమల నిర్మూలన లో భాగంగా పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలనిన్నారు. దోమతెరలను వాడాలని, వాడి పారేసిన కొబ్బరిబోండాలు, పాత టైర్లు,పాడైపోయిన రిఫ్రిజిరేటర్ లు తదితర పాత వస్తువులు ఇంటి చుట్టుప్రక్కల వుంచరాదని, వాటిలో నీరు నిలువ వుండి దోమల వద్ధికి దోహద పడతాయన్నారు. కావునా ,నీరు వాడుకొనే తొట్టెలు,పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, పాటశాల ఉపాధ్యాయులు, హెల్త్ అసిస్టెంట్లు రాచమల్ల శ్యామ్ ప్రసాద్, శ్రీధర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎవో శ్రీ రంజని

సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - తుళ్లూరు : మండల పరిధిలోని వడ్డమాను గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖాధికారులు శుక్రవారం సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు.అనంతరం కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కుల కార్డు(సి సి ఆర్ సి)కోసం దరఖాస్తు చేసుకునే విషయం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సి సి ఆర్ సి కార్డుల వల్ల పంట నమోదుతో పాటు సబ్సిడీపై విత్తనాలు,ఎరువులు, పంట నష్టం వాటిల్లినప్పుడు బీమా, ఇన్ ఫుట్ సబ్సిడీ, పంట ఉత్పత్తుల అమ్మకం లాంటి ప్రయోజనాలు పొందే వీలుంటుందని చెప్పారు.వి ఆర్ వో ను లేదా వ్యవసాయ శాఖాధికారులను సంప్రదించి వారి సూచనలకు అనుగుణంగా ధరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి కె శ్రీ రంజని కోరారు. అవగాహనా కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయాధి కారులు, రైతులు పాల్గొన్నారు.

కొనసాగిన లోకేష్ ప్రజాదర్బార్

ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లి తన నివాసంలో మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ శుక్రవారం కొన సాగింది. సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. లోకేష్‌కు అర్జీలు అందజేసి తమ సమస్యలను విన్నవిం చుకుం టున్నారు. వృద్ధులు, వికలాంగులు పింఛన్ల కోసం, యువత ఉద్యోగాల కోసం, విద్యా వైద్య సహాయం కోసం లోకేష్‌ను వేడుకుంటున్నారు. తాడేపల్లి పట్టణం సీతా నగరంకు చెందిన పలువురు యువకులు గంజాయి మత్తులో దాడులకు పాల్పడుతూ స్థానికులకు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని బాధితులు ఆంజనేయప్రసాద్, ఎం.అఖిల్ శుక్రవారం లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కట్ట భరత్ అనే వ్యక్తి కత్తితో తనపై దాడి చేయగా గాయపడినట్లు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ బిల్లు అధికంగా వచ్చిందని గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డును పునరుద్ధ రించాలని మంగళగిరికి చెందిన బి.వీరభద్రరావు మంత్రి లోకేష్‌కు అర్జీ అందజేశారు. అదే పట్టణానికి చెందిన పి.పార్వతి తనకు వితంతు పింఛను అందజేయాలని అర్జీ అందజేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీనిచ్చారు.

సమస్యలు తెలుసుకుంటున్న నారా లోకేష్

శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వ రస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్న పూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్యని పురస్క రించుకుని శుక్రవారం అన్నదానం నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాటా డుతూ ప్రతినెల శివాలయంలోని భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, ఆకుల ఉమా మహేశ్వరరావు, ఆకుల జయసత్య ,ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివసత్య నారాయణ, ఎన్ ప్రసాదు, గోపాలకృష్ణ నాగరాజు, ఏడుకొండలు, దుంపల సోములు,దామర్ల నాగరాజు, దామర్ల వీరాస్వామి, దామర్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి : రాష్ట్ర వ్యాపితంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం, కె. భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళగిరిలో ఉన్న విద్యా భవన్ లో పాఠశాల విద్యా డైరెక్టర్ పి. పార్వతికి శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం కె.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు 40 వేలు ఉన్నాయని, వీటిలో సుమారు 35 లక్షల 69 వేల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యా కానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ఇంకా పూర్తిస్థాయిలో అందించలేదని తక్షణమే అందించాలని, 8,9,10 తరగతుల విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 3,4,5 తరగతుల విలీన పక్రియ ఆపాలని దానికి సంబంధించి జీవో నెంబర్ 84,85,117 లను రద్దు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహర్షి, సహాయ కార్యదర్శి కె. నాని మొదలైన వారు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

తెంపల్లిలో పారని మురుగు

- భయం గుప్పెట్లో ప్రజలు

ప్రజాశక్తి-గన్నవరం : చినుకు పడితే చాలు తెంపల్లి మెయిన్ రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. ఎటు చూసినా నీరే కనిపిస్తుంది. సిమెంట్ రోడ్లు వేసిన కాంట్రాక్టర్ డ్రైయినేజీలు కట్టకుండా వదిలేశారు. కనీసం మురుగుపోయేందుకు వీలుగా రోడ్డు కింద తూములు కూడా పెట్టకపోవడంతో చిన్న వాన పడినా ముంపు సమస్య వ స్తోంది. ఈ గ్రామంలోమూడు వేల జనాభా ఉంది. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలోకోట్ల రూపాయ లతో ప్రధాన రహదారిని సిమెంట్ రోడ్డుగా మార్చారు. నిర్మాణ సమయంలో మురుగు వెళ్లే మార్గం మూసేశారు. అది నివాశితులకు శాపంగా మారింది. చినుకు పడితే జనాలకు కంటిమీద కునుకు ఉం డటం లేదు. పంచాయతీ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. గతేడాది రోడ్డు మునిగిపోకుండా గ్రావెల్ పోశారు. అయితే మురుగు కాల్వల సంగతి మర్చిపోయారు. వాటిని బాగు చేయాలంటే పంచాయతీలో నిధులు లేని సమయంలో ఇలాంటి సమస్య వస్తే సొంత డబ్బులు వ్యయం చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మురుగు నీటిలో వాటర్ పైపులైన్లు ఉండటంతో జనాలు కలుషిత నీటిని తాగాల్సి వస్తుంది. జర్వాలు, వాంతులు విరేచనాల భారిన పడాల్సి వస్తుంది.

అతి సార వస్తుందని భయమేస్తోంది : గంగాధర్

వాన పడితే భయం కలుగుతోంది. రోడ్లతో పాటు ఇళ్లకు నీరు చేరుతుంది. లోపల నుండి బయటకు వ చ్చే అవకాశం ఉండటం లేదు. ముసలివాళ్ల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. అతిసార వస్తుందని భయం కలుగుతుంది. నీరు ఆగకుండా చర్య లు చేపట్టాలని అధికారులను అడిగినా ఉపయోగం ఉండటం లేదు. ఎంత కాలం ఈ మురుగు కష్టాలు అనుభవించాలో తెలియడం లేదు. ఆర్డబ్ల్యుఎస్, అర్అండ్బి అధికారులు సమన్వయంతో ఈసమస్యను పరిష్కరించాలి.

అధికారుల వల్లే మురుగు సమస్య: నాగేశ్వరరావు

సిమెంట్ రోడ్లు వేయకముందు నీరు ఆగేది కాదు. రోడ్లు ఎత్తులో వేసిన తర్వాత మురుగు ఆగిపోతుం ది. వాన పడితే నీరెళ్లే మార్గం లేక రోడ్లన్నీ నిండిపోతున్నాయి. రోజుల తరబడి ఇంటి నుండి బయటకు రాలేని దుస్థితి ఉంటుంది. సిమెంట్ రోడ్లు వేశారని ఆనందం కంటే మురుగుతో చెప్పలేని బాధలు పడున్నాం.

మా అవస్థలు తీరెదెప్పుడో : కొండలు

మురుగుతో గ్రామస్తులు పడుతున్న అవస్థలు తీరెదెప్పుడో తెలియడం లేదు. పంచాయతీ అధికారులను అడిగితే పక్కా డ్రెయినేజీలు కట్టడానికి లక్షలు అవసరమని, అంత డబ్బులు ఖజానాలో లేవనిచెబుతున్నా రు. మండల స్థాయి అధికారులను అడిగినా పట్టించుకోలేదు. ఎమ్మెల్యేను అడుగుదామంటే అందుబాటులో లేరు. బిసిలు అధికంగా ఉంటున్న ఊర్లో సమస్యలు పరిష్కరించవద్దనే ఆలోచనలో అధికారులు ఉన్నారనే అనుమానం కలుగుతోంది. ఇప్పటికైనా మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.



ముమ్మరంగా యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం యుటిఎఫ్ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం రెండవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పెద్దవరం, చెరువుకొమ్ము పాలెం, తక్కెళ్లపాడు, లింగాలపాడు, అడవిరావులపాడు, అంబారుపేట, ఐతవరం, కంచల ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలలో సభ్యత్వాలు నమోదు చేశారు. ఉపాధ్యాయులు యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులపై పూర్తిగా వైద్యం జరగాలని కోరారు. ఉపాధ్యాయులు సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. డిఎస్సీ ఉపాధ్యాయుల నియామకం కంటే ముందుగానే ప్రస్తుత సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలు ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు యం వి ఎస్ ఎన్ బెనర్జీ, ప్రధాన కార్యదర్శి చిన్నం నరసింహారావు, సీనియర్ నాయకులు జక్కనాచారి, బి రామారావు, ఎలమందయ్య, బి.వి .రమణ, టి.వెంకటేశ్వరరావు,కె. దుర్గా ప్రసాదు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు 'దీవెన' ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: బ్లడ్ ఇన్ఫెక్షన్ హైపోతెర్మియా వ్యాధితో బాధపడుతున్న పది రోజుల పాపకు వైద్యం కోసం సాయం అందించారు. సత్యనారాయణపురం రామకోటి మైదానంకు

చెందిన రోజు వారి కూలి పనులు చేసుకునే తల్లిదండ్రులు మహాలక్ష్మి తేజ దంపతులు తమ పాప కోసం ఇప్పటికే చాలా ఖర్చు చేసి, సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించడం జరిగింది. విజయవాడ సిటీ పోలీస్ వారి దీవెన ఫౌండేషన్ తరపున రూ. 10 వేల ఆర్థిక సహాయం గ్రూప్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ నాగబాబు, రమణా నాయక్ హాస్పిటల్‌కు వెళ్లి శుక్రవారం సంబంధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందించడం జరిగింది. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ సర్పంచ్ రామారావు మృతి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండలంలోని, లింగగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ

సీనియర్ నాయకులు మురుకుట్ల రామారావు (68) శుక్రవారం మృతి చెందారు. మండలంలో టిడిపిలో కీలక నేతగా పార్టీ బలోపేతానికి ఆయన కషి చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ గ్రామానికి చేరుకుని మృతదేహంపై టిడిపి జెండా కప్పి, పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు రామారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

భవానీపురం హెచ్‌బి కాలనీకి చెందిన

ముగ్గురు బాలికలు, ఓ బాలుడు అదృశ్యం

- హైదరాబాద్‌లో ప్రత్యక్షం
- ఊపిరిపీల్చుకున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి- భవానీపురం: భవానీపురం హెచ్‌బీ కాలనీలో నివాసం ఉంటున్న ముగ్గరు బాలికలు, ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు భవానీపురంలోని ఎన్‌ఆర్‌ఐ కాలేజీలో ఇంటర్ చదువుతున్న ఓ బాలిక కాలేజీకి వెళ్తున్నానని శుక్రవారం ఉదయం గం. 8.30లకు వెళ్ళింది. అయితే కాలేజీ యాజమాన్యం 9.30 గంటలకు తమ కుమార్తె కాలేజీకి రాలేదని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తెలిపారు. దాంతో అప్రమత్తమైన కాలేజీ విద్యార్థిని తల్లిదండ్రులు సిద్ధిశేని దుర్గాభవానీ భర్త ధర్మరాజు భవానీపురం పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన విచారణ చేపట్టిన భవానీపురం పోలీసులు ఎన్‌ఆర్‌ఐ కాలేజీ విద్యార్థినితో పాటు వారి ఇంటి పక్క నివసించే భవానీపురంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చుదువతున్న మరో ఇద్దరు బాలికలు, బాలుడితో కలిసి నలుగురు రైలు ఎక్కి హైదరాబాద్ వెళ్ళినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో భవానీపురం పోలీస్‌స్టేషన్ నుండి టీమ్ ఎస్ఐ, సిబ్బంది హైదరాబాద్ వెళ్ళి వారిని క్షేమంగా విజయవాడకు తీసుకువస్తున్నట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. దీంతో వీరి తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

బందరు పోర్టు నిర్మాణ పనులు వేగవంతం

- కలెక్టర్ బాలాజీ ఆదేశం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. అలాగే పోర్టు కనెక్టివిటీ రైలు, రోడ్డు మార్గాల ఏర్పాటుకు భూసేకరణ సమస్యలు పరిష్కరించాలన్నారు. శుక్రవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్... పోర్టు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి భూ సేకరణ సమస్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణలో సమస్యలు రాకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, బందరు ఆర్డిఓ ఎం వాణి, మ్యారీ టైం బోర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు, మెరైన్ డివిజన్ డిఈఈ ఎం. శివయ్య, ఏఈ రామకష్ణ, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరెంటెంట్ తేజేశ్వరరావు, మేఘా ప్రతినిధులు రాఘవేంద్ర, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన యాత్రికులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శుక్రవారం సందర్భంగా అమ్మవారి, స్వామి వారి దర్శనార్థం యాత్రికులు శుక్రవారం విశేషంగా తరలివచ్చారు. రద్దీ, మరియు వేసవి దృష్ట్యా యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కె.ఎస్ రామారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ స్వామి వారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవల యందు విశేషంగా పాల్గొని, శ్రీ అమ్మవారిని స్వామివారిని

దర్శించుకున్నారు. శుక్ర, శని, ఆది వారాలలో యాత్రికుల రద్దీ దృష్ట్యా కార్యాలయం సిబ్బందికి ఈవో ప్రత్యేక విధులు కేటాయించారు. అమ్మవారి దర్శనార్థం ఘాట్ రోడ్ వైపు నుండి వచ్చే యాత్రికులు పాదాలు శుభ్రం చేసుకునేందుకు ఏర్పాటు చేసిన పైపులను ఆలయ ఈవో కె.ఎస్. రామారావు శుక్రవారం పరిశీలించారు.

స్వర్ణ తాపడంకు విరాళం

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో ఆలయం స్వర్ణ తాపడం పనుల కోసం వనస్థలిపురం, హైదరాబాద్‌కు చెందిన ముత్యాల బాల్‌రెడ్డి దంపతులు రూ.1,01,116లను ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్. రామారావుని శుక్రవారం కలిసి అందజేశారు. ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

10న ప్రదర్శన, ధర్నాలను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-తిరువూరు: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం, స్కీం వర్కర్లకు కనీసవేతన చట్టాలు అమలు కోసం ఈ నెల 10న డిమాండ్స్ డే సందర్భంగా తిరువూరు పట్టణ, మండల, పారి శ్రామిక కేంద్రాల్లో జరిగే ధర్నా, ప్రదర్శనలను జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. తిరువూరు ప్రభుత్వ ఏరియా ఆసుప త్రి సెంటర్‌లో అయన మున్సిపల్ కార్మికులతో కలిసి శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా అయన సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావుతో కలిసి మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతి రేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పుడే చేయడం లేదని చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట ల్లోనే ప్రైవేటీకరణ తప్పదని అర్థమవుతుందని సోమే శ్వరరావు పేర్కొన్నారు. అన్నింటికంటే అత్యంత ప్రమా దకరమైన లేబర్ కోడ్లను ఆమలుచేసే దస్త్రాన్ని కేంద్రం కదిలించటం అన్యాయమన్నారు. 2020 లోనే లేబర్ కోడ్లు ఆమోదించినా, కేంద్రం నేటివరకు వాటిని అమలు చేసే ఉత్తర్వులు జారీ చేయలేకపోయిందన్నారు. ఎన్ని కల అనంతరం లేబర్ కోడ్లను అమలుచేసే ఉత్తర్వులను జారీ చెయ్యటానికి సిద్ధపడుతుందన్నారు. లేబర్ కోడ్లు అమలు జరిగితే నేడు వున్న చట్టాల సారమంతా పోతుందని అయన పేర్కొన్నారు. సమ్మెలు చెయ్యటం కూడా సాధ్యంకాదన్నారు. పనివేళలు పెంచడం, ఉన్న హక్కులు తొలగించడం, జీతాలు పెంచక పోవడం, నిర్భంధాన్ని తీవ్రతరం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, నాగరాజు, రమణ, బాబురావు, వెంకటేశ్వరరా వు, వెంకటరావమ్మ, కృష్ణవేణి, నాగరాజు, రవి పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.